విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శనివారం 4 అక్టోబరు, 2025 | 4 పేజీలు

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను

క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు స్థానిక 41 వ డివిజన్ మనుమ సిద్ధి నగర్ ప్రాంతంలో శుక్రవారం పర్యటించారు. డివిజన్ పరిధిలో జరిగిన వివిధ రకాల సివిల్ వర్క్స్, డ్రైన్ కాలువలు, సి.సి రోడ్ల నిర్మాణం పనులను కమిషనర్ తనిఖీ చేశారు. స్థానికంగా నిర్మిస్తున్న నూతన భవనాలకు సంబంధించిన పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులను తనిఖీ చేశారు. భవనాలకు సంబంధించిన అసెస్మెంట్ డిమాండ్లతో భవనాల కొలతలను చెక్ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, రెవెన్యూ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

: మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: ఆటో డ్రైవర్ల కష్టాన్ని సీఎం చంద్రబాబు దగ్గరగా చూశారని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. వారి కష్టాలను తీర్చేందుకే ఆటో డ్రైవర్ల సేవలో అనే పథకానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. స్త్రీ శక్తి పథకం వల్ల నష్టపోతున్నామంటూ డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేయడంతో వారికి అండగా నిలిచేందుకు ఏడాదికి 15000 ఇచ్చేందుకు చంద్రబాబు ముందుకు వచ్చారని వెల్లడించారు. ఏపీ ప్రభుత్వంపై రూ.466 కోట్ల భారం

2

ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసే ప్రభుత్వం ఇది

- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుసారథ్యంలో కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు దసరా కానుకను ఇస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద ఆటో రిక్షా/ మాక్సి క్యాబ్/ మోటార్ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లోకి ప్రభుత్వం 15 వేలు జమ చేయనుండటంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఒక వైపు కంపెనీలు తెస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు... ఇటు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతున్నారని కొనియాడారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిందని అన్నారు. స్త్రీ శక్తి పథకం అమలుతో ఆదాయం తగ్గిన ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకునేందుకు ఏపీ ప్రభుత్వం ఈ ఆటో డ్రైవర్లకు సేవలో పథకం అమలు చేస్తోందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 2,90,234 మంది ఆటో డ్రైవర్లకు పథకం అమలవుతోందని పేర్కొన్నారు. అలాగే వాహన యజమానుల కోసం ప్రభుత్వం గ్రీన్ ట్యాక్స్‌ను కుదించిందని, రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్ ను ప్రభుత్వం రూ.3 వేలకు తగ్గించడంపై ఎంపీ హర్షం వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద అందే సహాయం వాహన రిపేర్లు, కుటుంబ అవసరాలు, ఇతర ప్రయోజనాలకు ఉపయోగపడుతుందన్నారు. ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా ఉన్నారని పేర్కొన్నారు.

సీఎం చంద్రబాబు మాటిస్తే నెరవేర్చి తీరుతారు

ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ద్వారా ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు 15 వేల ఆర్థిక తోడ్పాటు అందించడం సంతోషంగా ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు. ఆటో డ్రైవర్లకు ఏటా రూ.15,000 ఆర్థిక సహాయం ఇచ్చే కార్యక్రమాన్ని శనివారం లాంఛనంగా ప్రారంభిస్తున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు దసరా కానుకను ఇస్తోందన్నారు. ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా 2,90,234 మంది ఆటో రిక్షా/ మాక్సి క్యాబ్/ మోటార్ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.435.35 కోట్లు జమ చేయనుందని పేర్కొన్నారు. కోవూరు నియోజకవర్గంలోనే దాదాపు 3 వేలమందికి ఈ పథకం అమలవుతోందని అన్నారు. ఈ పథకం అమలు ద్వారా తక్కువ ఆదాయం ఉండే కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించడంతో పాటు వారి జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆమె తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం అందించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆమె వెల్లడించారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాల అమలుతో కూటమి ప్రభుత్వం తన ప్రాధాన్యతను చాటి చెప్పిందని వివరించారు.

దశాబ్దాల సమస్యకు నేటితో పరిష్కారం:ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : లిరికార్డు స్థాయిలో 50 రోజుల్లో సీసీ రోడ్డు, కల్వర్ట్, ఫుట్ పాత్ నిర్మాణంలి కోటి 17 లక్షల రూపాయలతో నిర్మించిన రామలింగాపురం అండర్ బ్రిడ్జి రోడ్డు, ఫుట్ పాత్, కల్వర్ట్ నిర్మాణాలను పుట్టంరెడ్డి సహర్ష రెడ్డి చేత ప్రారంభించిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. రామలింగాపురం అండర్ బ్రిడ్జి రోడ్డు, ఫుట్ పాత్, కల్వర్ట్ నిర్మాణాలకు మంత్రి పొంగూరు నారాయణ సహకారం మరవలేనిది. కామన్మ్యాన్ ఫోన్ కాల్ కు స్పందించిరామలింగాపురం అండర్ బ్రిడ్జి రోడ్డు, ఫుట్ పాత్, కల్వర్ట్ నిర్మాణాలు చేపట్ట మనీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని రామలింగాపురం అండర్ బ్రిడ్జి వద్ద కోటి 17 లక్షల

2లో

మా గ్రామాన్ని ముంపు గ్రామంగా అధికారులు గుర్తించాలి :సర్పంచ్

విశాలాంధ్ర:-రాపూరు:రాపూరు మండలం లోని తుమాయి గ్రామంలోకి అత్యంత సమీపంలోకి తెలుగు గంగ నీరు రావడంతో విషపురుగులు అన్నీ గ్రామంలో నివాసం గృహాలలోకి రావడంతో ప్రజలు భయ భ్రాంతులకు గురౌవుతున్నారని తుమాయి గ్రామ పంచాయతీ సర్పంచ్ పైడిపూల.చంద్రమోహన్ ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా తెలుగు గంగ ఆధికారులకు తెలియజేస్తూ. తెలుగు గంగ నీరు గ్రామంలోకి రావడంతో పాము లు, క్రిమికీటకాలు నివాస గృహల లోకి రావడంతో ప్రజలు భయ భ్రాంతులకు లోనౌతున్నారని. మా ఇంట్లోకి పాములు వచ్చాయని తుమాయి గ్రామ సర్పంచ్ పైడి పూల చంద్ర మోహన్ తెలిపారు. అదేవిధంగా తూమాయ గ్రామం లో అల్లం. ప్రభాకర్ అనే వ్యక్తిని ఈ విష పురుగు కాటు వేయడం తో నెల్లూరు అపోలో హాస్పిటల్ అడ్మిట్ చేసా రని.దయచేసి తెలుగుగంగ ఉన్నత అధికారులు స్పందించి మా గ్రామా న్ని ముంపు గ్రామంగా గుర్తించి, మా గ్రామ ప్రజలు కి నష్ట పరిహారం ఇప్పించాలని. మాకు ప్రాణ రక్షణ కల్పించాలని కోరుకుంటున్నామని సర్పంచ్ చంద్ర,మోహన్ తెలియజేసారు.

అశోక్ కి నివాళులర్పించిన సిపిఐ నాయకులు

విశాలాంధ్ర- కందుకూరు: రహదారి ప్రమాదంలో మృతి చెందిన ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఉపాధ్యాయ సంఘ నేత అశోక్‌కి సిపిఐ జాతీయ నాయకులు రావుల వెంకయ్య, జిల్లా నాయకులు దామ అంకయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, నాయకులు ఆనందమోహన్‌లు అశోక్ కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ కష్టపడి విద్య అభ్యసించి కావలి జవహర్ భారతి కళాశాలలో ఉన్నత విద్య అభ్యసించి 2005వ సంవత్సరంలో ఉపాధ్యాయునిగా బాధ్యతలు స్వీకరించి నిరంతరం విద్యార్థులను తీర్చిదిద్దటంలో ముందున్నారని అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో కూడా ఆయన ఉద్యమంలో ముందు బాగానే ఉండేవారని అన్నారు. 2014లో ఆదినారాయణ నేతృత్వంలో ఎస్ టి యు లో చేరి నాటి నుండి ఎస్టీయూ బలోపేతానికి నిరంతరం శ్రమించారని కొనియాడారు. ఆయన లేని లోటు ఉద్యమానికి తీరని లోటని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.

కార్మికులకు పని గంటల భారం తగ్గించాలి

విశాలాంధ్ర- ఉదయగిరి: పట్టణంలోని సుందరయ్య భవనంలో శుక్రవారం సిఐటియు మండల మూడో మహాసభ జి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. మండల సిఐటియు మహాసభలకు కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులు, పంచాయతీ కార్మికులు, భవన కార్మికులు, అంగన్‌వాడి ఆశ వీఓఏలు, ఆర్టిసి, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్, పోస్టల్ ఎంప్లాయిస్, ఆటో, ట్రాలీ, భవన నిర్మాణ కార్మికుల పాల్గొన్నారు, ఈ మహాసభకు జిల్లా సిఐటియు జిల్లా కార్యదర్శి షేక్ రెహానా బేగం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సిఐటియు జిల్లా మహాసభలు నెల్లూరు సరుకూరు గ్రామంలో ఈనెల 11 12 తేదీలలో జరుగుతాయని తెలిపారు. మహాసభకు ముందు అన్ని మండలాల సిఐటియు మహాసభలు నిర్వహించుకుని నూతన కమిటీలు హాజరుకావాలని తెలియజేశారు. ముఖ్యంగా కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం కొనసాగించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని అంగన్వాడీలకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రకరకాల రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని వేతనంతో కూడిన మెడికల్ లీవులు ఇవ్వాలన్నారు. ప్రజలు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని ఎక్కడ స్మార్ట్ మీటర్లు బిగించినా పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. పాత పద్ధతిలోనే కరెంటు బిల్లులు కరెంట్ మీటర్లు ఉండాలని సబ్సిడీలు కొనసాగించాలని భోజన కార్మికులకు నెల నెల బిల్లులు వేతనాలు వేయాలని మెనూ బిల్లు 20 రూపాయలకు పెంచాలని కనీస వేతనం 10000 ఇవ్వాలని ఈ మహాసభలో కార్మికుల తరపున డిమాండ్ చేశారు. అనంతరం ఉదయగిరి మండల సిఐటియూ కమిటీ 15 మందితో ఏర్పాటు చేశామని తెలిపారు. సిఐటియు కమిటీకి కన్వీనర్ గా ఎస్.కె నాయబ్ రసూల్, కో కన్వీనర్ గా జి నాగేశ్వరరావు, కోశాధికారిగా జి ప్రమీలమ్మను ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో మహాసభలో రైతు సంఘం నాయకుడు కాకు వెంకటయ్య ఎలక్ట్రిసిటీ రంగం విజయరామిరెడ్డి, మహిళా సంఘం మాదాల కామాక్షమ్మ కోడె రమణయ్యలు తదితరులు పాల్గొన్నారు.

నిత్య అన్న దాన పథకానికి విరాళాలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం లో నిత్య అన్న దాన పథకానికి తిరుపతి రూరల్ తోటపల్లి గ్రామ వాస్తవ్యులు కీశే సమయం విజయలక్ష్మీ జ్ఞాపకార్థం చిన్న రాఘవయ్య మరియు కుమా రులు 1లక్ష రూపాయలు,మరియు నెల్లూరు టౌన్ వాస్తవ్యులు కొర్రపాటి వేణుగోపాల్,సాయి రోహిత్ గార్లు నిత్యాన్నదాన పథకమునకు రూ:- 50,000/- విరాళంగా అలయ ఉప కమీషనర్ మరియు కార్యనిర్వాహక అధికారి పొర్రెడ్డి.శ్రీనివాసులు రెడ్డి అందజేశారు.

రాపూరు నుండి వెంకటగిరి కి ఆటోల ర్యాలీ

విశాలాంధ్ర-రాపూరు:రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయు డు శనివారం వాహనం మిత్ర ఆటో డ్రైవర్ల ఖాతాలో రూ 15 వేలు జమ చెస్తున్న సందర్భంగా శనివారం ఉదయం 9 గంటల కు రాపూరు లోని మద్దెల మడుగు సెంటర్ నుండి వెంకటగిరి కి ర్యాలీగా ఆటో డ్రైవర్ల సేవా కార్యక్రమానికి బయ లుదేరుతున్న సందర్భంగాశనివారం రాపూరు మండలంలోని తెలుగు దేశం, జనసేన , బీజేపీ నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరై కార్యక్ర మం విజయవంతం చేయాలని రాపూరు మండల టి డి పి మండ లాధ్యక్షులు దందొలు వేంక టేశ్వర రెడ్డి పిలుపు నిచ్చారు.

పెట్టుబడిదారులకు అవగాహన కల్పించేందుకు 'నివేశ్ బస్ యాత్ర'

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్: భారతదేశంలోని రెండవ పురాతన ఆస్తి నిర్వహణ సంస్థ కెనరా రోబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ (కెనరా రోబెకో మ్యూచువల్ ఫండ్‌కు పెట్టుబడి నిర్వాహకుడు), తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు ఒక నెల రోజుల పాటు పెట్టుబడిదారుల విద్యా కార్యక్రమం 'నివేశ్ బస్ యాత్ర'ను నిర్వహిస్తోంది. దానిలో భాగంగా ఈ బస్సు నెల్లూరు కు శుక్రవారం చేరుకుంది. కర్నూలు, అనంతపురం, తిరుపతి, నెల్లూరు, గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం మీదగా ప్రయాణించి, ప్రతి నగరంలోని స్థానిక నివాసితులకు పెట్టుబడిదారులకు అవగాహన కల్పిస్తోంది. ఈ సందర్భంగా కెనరా రోబెకో ఏఎంసి మేనేజింగ్ డైరెక్టర్ , చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రజనీష్ నరులా మాట్లాడుతూ "నేటి ఆర్థిక రంగంలో, విజ్ఞానం అనేది అవగాహన వలె శక్తివంతమైనది. తగిన సమాచారం ఉన్న పెట్టుబడిదారుడు తమకు తాముగా మెరుగైన నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా విస్తృతస్థాయిలో ఆర్థిక పర్యావరణ వ్యవస్థను కూడా బలోపేతం చేస్తాడు. పెట్టుబడి జ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి, ఆచరణీయంగా మార్చడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని అన్నారు. "నివేశ్ బస్ యాత్ర ఆర్థిక విద్యను సమాజాలకు నేరుగా తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే కేరళ, పంజాబ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు , కర్ణాటక వంటి రాష్ట్రాలకు చేరుకున్న మేము ఇప్పుడు దానిని తెలంగాణ , ఆంధ్రప్రదేశ్‌కు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు . హైదరాబాద్, కర్నూలు, అనంతపురం, తిరుపతి, నెల్లూరు, గుంటూరు, విజయవాడ నుండి విశాఖపట్నం నివాసి తులకు పెట్టుబడులను సరళీకృతం చేయడానికి, అపోహలను తొలగించడానికి, దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికను స్వీకరించడానికి ఇది సహాయపడుతుంది" అని అన్నారు."ఆర్థిక జ్ఞానాన్ని ఆచరణ ాత్మకంగా అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పెట్టుబడి దారు లను శక్తివంతం చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. " అని కెనరా రోబెకో ఏఎంసి, సేల్స్ మార్కెటింగ్ హెడ్ గౌరవ్ గోయల్ అన్నారు. ఆయనే మాట్లాడుతూ "ఈ కార్యక్రమం ద్వారా, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిని సరళీకృతం చేయడం, కార్యాచరణ మార్గదర్శకత్వాన్ని అందించడం, సాధారణ అపోహలను తొలగించటం, పెట్టుబడిదారులు విశ్వాసాన్ని పెంపొందించుకోవడం, సంపద సృష్టికి దీర్ఘకాలిక విధానాన్ని అవలంబించడంలో సహాయపడటం మా లక్ష్యం" అని అన్నారు.

ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి) వివరించారు. స్త్రీ శక్తి పథకం వల్ల జీవనోపాధి ఇబ్బంది ఎదురైన ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక సాయం చేసి సీఎం చంద్రబాబు గొప్ప మనసు చాటుకున్నారని మంత్రి నారాయణ కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న చంద్రబాబు నాయుడు... ఆటో డ్రైవర్ల కోసం కూడా నూతన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అలాగే ఆటో యజమానుల కోసం ప్రభుత్వం గ్రీన్ ట్యాక్స్‌ను కుదించిందని, రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్ ను ప్రభుత్వం రూ.3 వేలకు తగ్గించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద అందే సహాయం వాహన రిపేర్లు, కుటుంబ అవసరాలు, ఇతర ప్రయోజనాలకు ఉపయోగపడుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు సీఎం చంద్రబాబుని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా నారాయణ కోరారు.

దశాబ్దాల సమస్యకు నేటితో పరిష్కారం:ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి) రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డు, ఫుట్ పాత్, కల్వర్ట్ నిర్మాణాలను పుట్టంరెడ్డి సహర్ష రెడ్డి చేత శుక్రవారం ప్రారంభించిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ స్థానిక కార్పొరేటర్ మారంరెడ్డి జ్యోతి ప్రియ. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని నెల్లూరు రూరల్ ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా. మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు రూరల్ అభివృద్ధికి పూర్తీ సహకారం అందిస్తున్నారు. పదికాలాలపాటు నెల్లూరు రూరల్ లో ఎప్పుడు అభివృద్ధి జరిగిందంటే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు జరిగిందని ప్రజలు చెప్పుకునేవిధంగా పనిచేస్తా. అని అన్నారు. పై కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, సుందర రామిరెడ్డి, పావుజెన్ని చంద్ర శేఖర్ రెడ్డి, గునకుల కిషోర్, కృష్ణారెడ్డి, సుధా మాధవ్, కరీం, బాలు, కృష్ణమోహన్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్,వర్ధన్, కాకు మురళి రెడ్డి, ఆనంద్, బీజేపీ నాయకులు చిలకపాటి శ్రీనివాసులు, ఫణి రాజు, టీడీపీ క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్య స్వామి ఆశ్రమంపై వివాదాలు తగవు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ఈఓగా బాల సుబ్ర హ్మణ్యం జీవితాన్ని ఆశ్రమానికి అంకితం చేశారు. బాలసుబ్రహ్మ ణ్యంకు అండగా భక్తులుఅనవసర వివాదాలు సృష్టించే వారి సంగతి వెంకయ్య స్వామే చూసుకుంటారు. గొలగమూడి భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి భక్తులు, ఉభయకర్తలు, దాతలు తనను వేదాయపాళెం కార్యాలయంలో కలిసిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిఅన్నారు. చేజర్ల మండలం నాగులవెల్లి టూరుకు చెందిన వెంకయ్య స్వామి 1982 ఆగస్టు 24న గొలగమూడిలో శాశ్వత యోగనిద్రలోకి చేరారు అప్పట్లో ఆయనను కుటుంబసభ్యులు, బంధువులెవరూ పట్టించుకోలేదు. భక్తులే ఆయన సమాధికి గుడి కట్టించి పూజలు చేస్తూ వస్తున్నారు. గొలగమూడిలో భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆశ్రమం అంచెలంచెలుగా అభి వృద్ధి చెందింది కొన్ని వివాదాల నేపథ్యంలో హైకోర్టు గొలగవ మాడి ఆశ్రమ ఈఓగా టీటీడీ విశ్రాంత జేఈఓ. బాలసుబ్రహ్మ ణ్యంను నియమించింది అప్పటికే ఐఏఎస్ అధికారిగా రిటైర్డ్ అయిన బాలసుబ్రహ్మణ్యం టాటా కంపెనీలో కీలక పోస్టులో ఉన్నారు హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఆయన గొలగమూడి భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆశ్రమ బాధ్యతలు చేపట్టారు ఈఓగా బాలసుబ్రహ్మణ్యం, రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ, రిటైర్డ్ హైకోర్టు జడ్జి, చీఫ్ ఇంజనీర్, ఇద్దరు చార్టర్డ్ అకౌంటెంట్లతో పాటు భక్తులు, దాతలు కలిసి 13 మందితో హైకోర్టు కమిటీ నియమించింది కలెక్టర్, ఎస్పీ కూడా ప్రత్యేక అధికారులుగా ఆశ్రమ నిర్వహణను పర్యవేక్షిస్తారు. 2006లో బాలసుబ్ర హ్మణ్యం బాధ్యతలు చేపట్టేనాటికి ఆశ్రమ ఆస్తుల విలువ రూ.7 కోట్లు ప్రస్తుతం ఆశ్రమ ఆస్తుల విలువ రూ.200 కోట్లకు దాటిందివెంకయ్య స్వామికి తెలుగు ప్రజల్లోనే కాదు పొరుగు రాష్ట్రాల్లోనూ కోట్లాది మంది భక్తులున్నారు ఒక్క రూపాయి జీతం లేకుండా 24 గంటలూ వెంకయ్య స్వామి సేవలో తరిస్తున్నారు ఆశ్రమ ఆస్తుల విలువ రూ.200 కోట్లకు పెరిగిన నేపథ్యంలో బంధువుల పేరుతో కొందరు వివాదాలు సృష్టించడం తగదు బాలసుబ్రహ్మణ్యం అవినీతికి పాల్పడుతు న్నారని హైకోర్టుకు ఫిర్యాదులు చేయడం దురదృష్టకరం

బాలసుబ్రహ్మణ్యంకు అండగా నిలుస్తాం

ఐఏఎస్ అధికారిగా సుదీర్ఘకాలం అందించిన సేవలను గుర్తించి బాలసుబ్రహ్మణ్యంను అప్పట్లో ఎన్టీఆర్ తిరుమల జేఈఓగా నియమించారు. తిరుమల చరిత్రలో తొలి జేఈఓ ఆయనే. కొత్తగా ఆ పోస్టు సృష్టించి బాలసుబ్రహ్మణ్యంకు ఆ బాధ్యతలు అప్పజెప్పారు 11 ఏళ్ల పాటు ఆయన టీటీడీ జేఈఓగా వెంకటేశ్వర స్వామికి నిజాయతీగా సేవలందించి మచ్చలేని అధికారిగా గుర్తింపు పొందారు. బాలసుబ్రమ్మ ణ్యంలోని అంకితభావాన్ని గుర్తించిన హైకోర్టు ఆయనకు బలవంతంగా గొలగమూడి ఆశ్రమ బాధ్యతలు అప్పజెప్పింది

రోడ్డు ప్రమాదంలో అశోక్ బాబు మృతి

విశాలాంధ్ర-కందుకూరు: ఓగురు దగ్గర ప్రమాదవశాస్తూ యాక్సిడెంట్ లో మరణించిన ఎస్టియు జిల్లా నాయకులు డివిజన్ నాయకులుఅశోక్ బాబు ఆకస్మిక మరణం ఆయన పాఠశాలకి కుటుంబానికి సంఘానికితీరని లోటు: ఆదర్శ ఉపాధ్యాయ నేత అశోక్ బాబు ఉపాధ్యాయుల ఉద్యమ చరిత్రలో ఒక ప్రకాశవంతమైన అధ్యాయం ఆగిపోయింది. నిరంతరం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటుపడిన, ఎందరికో స్ఫూర్తినిచ్చిన ఆదర్శ నేత అశోక్ బాబు ఆకస్మిక మరణం యావత్ ఉపాధ్యాయ లోకాన్ని, ముఖ్యంగా ఎస్.టి.యు. టీచర్స్ యూనియన్ ను కుటుంబాన్ని శోకసముద్రంలో ముంచివేసింది. వారి అకాల మరణం తీర్చలేని లోటుగా మిగిలిపోయింది. ఉపాధ్యాయుల హక్కుల కోసం నిరంతర పోరాటం చేశారు. ప్రభుత్వ విధానాలలో ఉపాధ్యాయుల హక్కులు, గౌరవం నిలబడేలా చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన గొంతుక ఎప్పుడు ఉపాధ్యాయుల ఆవేదనను, ఆకాంక్షలను ప్రతిబింబించేది. వృత్తి పట్ల ఆయనకున్న అంకితభావం, పట్టుదల మరెందరికో మార్గదర్శకమైంది.

ఎస్టీయూకు ఎనలేని సేవలు

విద్యారంగంలో మార్పు కోసం, ఉపాధ్యాయ సంఘం బలోపేతం కోసం అశోక్ బాబు ఎస్.టి.యు. యూనియన్‌కు ఎనలేని సేవలు అందించారు. సంస్థాగత బలం పెంచడంలో, సభ్యుల మధ్య ఐకమత్యాన్ని నెలకొల్పడంలో ఆయన చూపిన చొరవ అమోఘం. యూనియన్‌కు ఆయన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయి.

ఎంపిడివో కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కలువాయి: కలువాయి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గురువారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ సహాయకులు యం. రమేష్ బాబు,జూనియర్ సహాయకులు కె వి శ్రీనివాస్ కుమార్,డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని చుండి గ్రామం లో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో 10లక్షలు రూపాయలతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి మాలకొండ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు చెరువు పల్లి సాంబయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు చొప్పర రాఘవులు,చెరువుపల్లి పెద మాల్యాద్రి, చెరువుపల్లి హనుమంతురావు, చొప్పర బ్రహ్మయ్య,ముతకని వెంకట్రావు, ముతకని రవణయ్య, జల్లి మధు, చుండి బ్రహ్మయ్య,బోడ చిరంజీవి, బోడ అంజిబాబు,ఇరుపని అంకయ్య, ఇరుపని లక్ష్మీనరసింహం,ఇరుపని లక్ష్మయ్య, ఇరుపని వెంకన్న, చెరువుపల్లి మల్లికార్జున,చెరువుపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పోషణ మహా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: 8వ రాష్ట్రీయపోషణ మహా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ సునీత అన్నారు. గురువారం వలేటివారిపాలెం టు సెక్టార్లో సిడిపిఓ ఉషారాణి సూచనల మేరకు సూపర్వైజర్ సునీత అధ్యక్షతన అయ్యవారిపల్లి అంగన్వాడి సెంటర్లో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ్ మహా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ సుపోషిత్ భారత్ సక్షం భారత్ ఆరోగ్య వంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత ఏఎన్ఎం విజయ కుమారి ఆశ ధనలక్ష్మి స్కూల్ హెడ్మాస్టర్ డి సుజాత టీచర్లు వెంకట్రావు రజిత అంగన్వాడి వర్కర్స్ సుమలత కోటేశ్వరి అంగన్వాడి హెల్పర్ శిరీష గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భద్రకాళి అలంకరణలో అమ్మవారు

విశాలాంధ్ర:-మనుబోలు:: మనుబోలు కోదండరాంపురం దేవాంగ వీధిలో వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారికి శుక్రవారం భద్రకాళి అలంకరణ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమాల్లో ఉభయ దాతలుగా కయ్యూరు సుధాకర్ రెడ్డి, సుమతి వ్యవహరించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజ నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

అశోక్‌కి నివాళులర్పించిన సిపిఐ నాయకులు

విశాలాంధ్ర-కందుకూరు: రహదారి ప్రమాదంలో మృతి చెందిన ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు ఉపాధ్యాయ సంఘ నేత అశోక్ కి సిపిఐ జాతీయ నాయకులు రావుల వెంకయ్య, జిల్లా నాయకులు దామ అంకయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, నాయకులు ఆనంద మోహన్‌లు అశోక్ కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 2014లో ఆదినారా యణ నేతృత్వంలో ఎస్ టి యు లో చేరి నాటి నుండి ఎస్టీయూ బలోపేతానికి నిరంతరం శ్రమించారని కొనియాడారు. ఆయన లేని లోటు ఉద్యమానికి తీరని లోటని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.

కూటమి పార్టీల జెండాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-జలదంకి: మండలంలోని చామదల గ్రామంలో శుక్రవారం కూటమి పార్టీల జెండాలు ఆవిష్కరణ జరిగింది. మండల పార్టీ యువ నాయకులు మునగాల తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి ,బిజెపి,జనసేన పార్టీల జెండా లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఎస్టియు జిల్లా అధ్యక్షుడు అశోక్ మృతి

ఉపాధ్యాయ రంగానికి తీరని లోటు

- సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఎస్టియు జిల్లా అధ్యక్షుడు అశోక్ గురువారం ఉదయం మోటార్ బైక్ మీద కందుకూరు నుంచి కావలికి ఒక వివాహానికి హాజరయ్యే నిమిత్తం ఎస్టియు కార్యక్రమాలపై కరపత్రాలు పంచేందుకు బయలుదేరి వెళ్తున్నప్పుడు కందుకూరు దాటి ఒకూరు సమీపంలో ఒక రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. అశోక్ మరణ వార్త తెలిసిన వెంటనే నెల్లూరు జిల్లా సిపిఐ కార్యదర్శి అరిగెల సాయి, జిల్లా కార్యవర్గ సభ్యులు పి. మాలకొండయ్య ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జిలాని ఖాన్ ప్రమాద స్థలానికి వెళ్లడం అక్కడ ప్రమాదం జరిగిన తీరును పరిశీలించిన తర్వాత కారు అతివేగంగా అజాగ్రత్తగా కారు డ్రైవ్ చేయడం వలన ప్రమాదం జరిగి అశోక్ మృతి చెందడు అని నిర్ధారించిన సిపిఐ బృందం కందుకూరు పోలీస్ స్టేషన్‌కి వెళ్లి సిఐ,ఎస్ఐ లతో మాట్లాడి ఆకేసు కి సంబంధించి పూర్వాపరాలు పరిశీలించి దోషులపై కఠినంగా శిక్షించే చర్యలు తీసుకోవాలని కోరారు. పలుకూరులో అశోక్ నివాసం వద్ద వెళ్లి అతని భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో నెల్లూరు, ప్రకాశం జిల్లాల కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శులు అరిగెల సాయి, యం ఎల్ నారాయణ, జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సభ్యులు మాలకొండయ్య ఏఐటియుసిజిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్ తదితరులు ఆయనకి ఘనంగా నివాళులు అర్పించి వారి సతీమణినీ కలిసి ఆమెకి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేయడం జరిగింది. అశోక్ ఇటీవల ఒంగోలులో జరిగిన సిపిఐ రాష్ట్ర మహాసభలు, నెల్లూరు జిల్లా మహాసభలో కీలకపాత్ర వహించాడు. కామ్రేడ్ అశోక్ మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి,ప్రత్యేకించి ఎస్టియు ఉద్యమానికి తీరని నష్టం అని నష్టం అని అన్నారు. ఆయన మృతికి జోహార్లు అర్పించారు.

రూరల్ సీఐని సన్మానించిన వెంకట రమణయ్య

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: నెల్లూరు రూరల్ సర్కిల్ సిఐ గుంజి వేణుకు, న్యాయవాది, సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య ఆత్మీయ పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య మాట్లాడుతూ విజయదశమి, నేటి ఏకాదశి శు భాకాంక్షలు తెలియజేశానని తెలిపారు. ఆధ్యాత్మిక వేత్త తాళ్లూరు పెంచలయ్య దుర్గామాత ఆశీర్వచనం చేసినట్లు తెలిపారు. అమ్మవారు ఆశీస్సులు ఆయనకు, ప్రజలందరికీ కలగాలని కోరుతున్నానని అన్నారు. నెల్లూరు రూరల్ పరిధిలో మరింతగా శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, నేరాలను నియంత్రిస్తూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో సిఐ ఉంటూ, పదోన్నతి పొందాలని దైవాన్ని కోరినట్లు తెలిపారు. అలాగే రామలింగాపురం అండర్ బ్రిడ్జి నూతన రోడ్డు పునః ప్రారంభం సందర్భంగా, ట్రాఫిక్ నియంత్రణ చేస్తున్న పోలీసులు పనితీరు అభినందనీయమని అన్నారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్

విశాలాంధ్ర- ముత్తుకూరు: సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమం మండలంలోని పిడత పోలూరు పంచాయతీలు శు క్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ నాగమణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద మధ్యతరగతి వారిని దృష్టిలో పెట్టుకుని జీఎస్టిని తగ్గించడం జరిగిందన్నారు. అందువల్ల పేద మధ్య తరగతి వారు సేవింగ్స్ చేసుకునేందుకు అవకాశాలు ఉన్నాయని ఆమె సూచించారు. నిత్యావసర వస్తువుల ధరలు జీఎస్టి తగ్గినందున ధర్గగూడ తగ్గడం జరిగిందన్నారు. అలాగే రైతులు ఉపయోగించే వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్ల పై కూడా జీఎస్టి తగ్గించడంతో వారికి కూడా రైతులకు కూడా సేవింగ్స్ చేసుకునే అవకాశం ఉంటుందని మండల వ్యవసాయ అధికారి జోత్స్నారాణి తెలిపారు. పిడత పోలూరు సాయి రెడ్డి సంఘం అధ్యక్షులు సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు అధికారులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులచే అవగాహన కార్యక్రమాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, అడిషనల్ యస్పి.(అడ్మిన్) సూచనలతో, జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజలతో భాగస్వాములయ్యేలా కార్యాచరణ రూపకల్పనజిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఆట కట్టించుటకు ఆయా గ్రామాలలోని గ్రామస్తులు, గ్రామ పెద్దలతో యువతతో సమావేశం నిర్వహిస్తున్న నెల్లూరు పోలీసులు. అందులో భాగంగా ఆయా పరిధిలోని గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యలు,ఆస్థి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి, గంజా, ఇసుక అక్రమ రవాణా, రోడ్డుప్రమాదాలనివారణగురించి,మహిళలుబాలబాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి ప్రజలకు అవగాహన కలిగి స్తున్న నెల్లూరు పోలీసులు. గ్రామాల్లో తగాదాలు, గొడవలు పడరా దని, అందరూ కలిసిమెలిసి సామరస్యంగా జీవించాలని వారికి తెలియజేయడం జరిగింది. ఇసుక, మద్యం, గంజాయి ఇతర నిషేధిత వస్తువుల అక్రమ రవాణా అడ్డుకట్ట వేయడానికి గ్రామస్థులు సహకారం అందించాలని ఆయా పరిధిలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా. చెడునడత, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్నవారికి పోలీస్ అధికారుల కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారుల హెచ్చరించారు.

రీసర్వే ను రైతులు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: త్వరలో జరిగే రీసర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ నయీమ్ అహ్మద్ తెలిపారు. గురువారం మండలంలోని శాఖవరం గ్రామ సచివాలయంలో రీ సర్వే పైగ్రామ సభ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే మీ గ్రామ వీఆర్ఓ ని మరియు సర్వేయర్ సంప్రదించాలని అన్నారు. అనంతరంగ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ వీఆర్వో రైతులకు పాల్గొన్నారు.

కిరణ్ కుమార్‌కి డాక్టరేట్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఎన్ ఎల్ఎన్ కిరణ్ కుమార్ కి సివిల్ ఇంజనీరింగ్ లో డాక్టరేట్ నెల్లూరు నగరం పోస్టల్ కాలనీ కు చెందిన నున్నా లక్ష్మీనరసింహ కిరణ్ కుమార్ సివిల్ ఇంజినీరింగ్ లో డాక్టరేట్ సాధించారు. ఎస్ వి యూనివర్శిటీ ప్రొఫెసర్ ఐవిరమణా రెడ్డి పర్యవేక్షణలో "స్ట్రెంగ్త్ అండ్ డ్యూరెబిలిటీ అఫ్ ఫ్లయాష్ బేస్డ్ సెల్ఫ్ కంపాక్ట్ఇంగ్ జిఓ పాలిమర్ కాంక్రీట్ విత్ ది అడిషన్ ఆఫ్ నానోసిలికా" అనే అంశం పై పరిశోధన చేసి పత్రాలను సమర్పించడం తో ఆయనకు యూనివర్సిటీ అధికారులు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ పరిశోధనలో భాగంగా ఫ్లైయాష్ ఆధారిత జియోపాలిమర్ కాంక్రీట్ అనేది సాంప్రదాయ పోర్ట్లాండ్ సిమెంట్‌కు ప్రత్యామ్నాయంగా అభివృద్ధి చేయబడిన పర్యావరణ హితమైన కాంక్రీట్. దీని తయారీలో ఫ్లైయాష్ (ఒక పారిశ్రామిక వ్యర్థం) ప్రధాన బైండింగ్ మెటీరియల్‌గా ఉపయోగించబడుతుంది. దీనిలో సెల్ఫ్ కాంపాక్టింగ్ లక్షణాలు కలిపినప్పుడు, అది ఆటోమేటిక్ గా తనకు తానే కాంపాక్ట్ అవుతుంది, ఈ సందర్భంగా డాక్టరేట్ ప్రకటించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. తన తల్లిదండ్రులు కల నేటికి నెరవేరిందని అయితే ఈనాడు వారు లేకపోవడం చాలా బాధాకరం అయినా వారి ఆశయాల కనుగుణం గా డాక్టర్ పొందటం తనకు ఎంతో గర్వంగా ఉందని కిరణ్ తెలిపారు.తనకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన అధ్యాపకులకు, కుటుంబ సభ్యులకు, ప్రత్యేకంగా గైడ్ అయినటువంటి ప్రొఫెసర్ ఐవిరమణారెడ్డి కి కృత్షతలు తెలుపుకున్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి: కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి శుక్రవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.. కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు దామా మాల్యాద్రి - కుసుమకుమారి దంపతుల కుమార్తె మంజూష చౌదరి వివాహం కె.వి.ఆర్ కన్వెన్షన్ లో శుక్రవారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి , రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కావలి పట్టణం వాయునందన ప్రెస్ వీధికి చెందిన కొమరా వెంకట్రావు - కవిత దంపతుల గృహప్రవేశ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని గృహ యజమానులను ఆశీర్వదించారు. కావలి పట్టణం ఉత్తర శివార్లలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన సాయి కృష్ణ అపోలో టైర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనలేకపోయిన కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి శుక్రవారం వారి షాప్ కు వెళ్లి వారిని సంబ్రమాశ్చర్యానికి గురి చేశారు. షాపులోని వివిధ టైర్లను, ఆధునిక వస్తువులను పరిశీలించారు. షాప్ కు విచ్చేసిన ఎమ్మెల్యేను షాప్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. కావలి పట్టణానికి చెందిన కొండా వెంకటరామిరెడ్డి - సుభాషిని దంపతుల కుమారుడు వెంకట అశోక్ కుమార్ రెడ్డి వివాహం కావలి పట్టణంలోని ఆర్ఎస్ఆర్ కళ్యాణమండపంలో గురువారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కావలి పట్టణం పాతూరుకు చెందిన చేజర్ల తిరుపతిరెడ్డి - జ్యోతి దంపతుల కుమార్తె డాక్టర్ శ్రీ చందన వివాహం శివాలయం పక్కన గల ది హ్యాండ్లూమ్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో గురువారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

మెప్మాకు స్వచ్ఛ ఆంధ్రలో అరుదైన గౌరవం

విశాలాంధ్ర-నెల్లూరు: బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని మెప్మాకు స్వచ్ఛ ఆంధ్ర లో అరుదైన గౌరవం దక్కింది.మెప్మాలోని నాలుగవ సమైక్య లో టెర్రర్ గార్డెన్స్ ఏర్పాటు చేసి వివిధ రకాల కూరగాయలు.పూలు సాగు చేయడంతో ఈ స్థానం దక్కిందని మెప్మా ఐబి అంకయ్య ఓ ప్రకటనలో తెలిపారు.ఇటీవల స్వచ్ఛంద అధికారులు వీటిని పరిశీలించి రాష్ట్ర స్థాయి అధికారులకు నివేదిక అందించారు. రాష్ట్రస్థాయిలో జరిగిన ఎంపికలలో బుచ్చి మెప్మా పేరు ఉండడం సంతోషంగా ఉందన్నారు.టెర్రర్ గార్డెన్స్ పై పొదుపు సంఘాల లోని మహిళలను ప్రోత్సహించిన ఆర్ పి షబ్నం ను అభినందించారు.

మహాత్మ గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రిలకు ఘన నివాళులు

నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:మహాత్ముడు మనకు బోధించిన శాంతి, సత్యం,అహింసా మార్గాలు ఎప్పటికీ అనుసరణీయ మన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శిఅరిగెలసాయి. మహాత్మా గాంధీ లాల్ బహుదూర్ శాస్త్రి ల జయంతి సందర్భంగా జాతిపిత విగ్రహానికి, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాల ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాఅరిగెల సాయి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసంగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రిలు చేసినత్యాగం, అహింసాయుత పోరాట స్ఫూర్తి భావి తరాలకు ఆదర్శనీయమన్నారు. నిరాబంబరతకు నిలువెత్తు రూపమైన మహాత్మా గాంధీ అనేది కేవలం ఒక వ్యక్తి పేరు కాదు, ఒక సాత్విక జీవన విధానమన్నారు. అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం, అసత్యాన్ని తిరస్కరించే నిజాయితీ, స్వేక్ష, సమానత్వం లాంటి గాంధీజీ ఆశయాలను సాకారం చేసే దిశగా కృషి చేయడమే బాపూజీకి మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు. కానీ నేటి పాలకులు అటువంటి మహాత్మ గాంధీని చంపినటువంటి గాడ్సేను దేవుడుగా పూజిస్తూ మహాత్మా గాంధీ అంబేద్కర్ లాంటి వాళ్ళ ఆశయాలను తుంగలోకి తొక్కుతున్నారని ఈరోజు భారతదేశంలో అనగారిన వర్గాలను పైకి తీసుకురావాలని అటువంటి లక్ష్యంతోనే బీసీలకు రిజర్వేషన్లు ఏర్పాటు చేస్తే నేడు పాలకులు అందుకు విరుద్ధంగా బీసీలకు రాజ్యాంగపరంగా లభించవలసిన హక్కులను కాలరాస్తూ అన్యాయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశంలో ఏ రోజు స్వతంత్ర పోరాటంలో ఆర్ ఎస్ ఎస్ పాల్గొన్న ఇట్లు చరిత్రలో ఎక్కడ దాక లేదని బ్రిటిషర్లకు తొత్తులుగా పనిచేసినటువంటి ఆర్ఎస్ఎస్ సంస్థఆలాంటి సంస్థల పేరుతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం వంద రూపాయలు విడుదల చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేసేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ, ఇప్పుడు సిద్ధంగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నంది పోగు రమణయ్య సీనియర్ నాయకులు వి రామరాజు పి మాలకొండయ్య ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు లీలామోహన్ జిల్లా రైతు సంఘం అధ్యక్షులు షాన్వాజ్ పాల్గొన్నారు.

బైక్ ర్యాలీని
జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు మండల ఫ్యాప్టో సభ్యసంఘాల సమావేశం బహుజన టీచర్స్ అసోసియేషన్ (బి టి ఏ) కందుకూరు డివిజన్ కార్యాలయంలో షేక్ అబ్దుల్లా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బిటిఏ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కల్లగుంట మోహన్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు రేపు డివిజన్ కేంద్రాలలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. యుటిఎఫ్ అధ్యక్షులు చిత్తారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రేపు జరిగే బైక్ ర్యాలీ సాయంత్రం ఐదు గంటలకు ఎన్టీఆర్ బొమ్మ దగ్గర నుంచి అంకమ్మ గుడి మీదగా ఆర్డీవో ఆఫీస్ వరకు చేరుతుందన్నారు. ఈ ర్యాలీలో ఫ్యాప్టో సంఘాల సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కలెక్టర్‌ను కలిసిన
రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు

విశాలాంధ్ర -నెల్లూరు సిటీ : నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాంశు శుక్లా ని మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్‌పిఐ పార్టీ నెల్లూరుజిల్లా అధ్యక్షులు ఎస్ కే మాబు .. నెల్లూరు జిల్లాలో రైతులకు పెద్దపీట వేయాలని జిల్లాలో ప్రతి ఒక్కరికి సామాజిక న్యాయం అందే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ గారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టపు రంగారావు జిల్లా ఉపాధ్య క్షులు బత్తల మధుసూదన్ దుంపల సుబ్బారావు ముసలి జయరాజ్ తదితరులు పాల్గొన్నారు

ఆదిత్య హాస్పిటల్‌లో అన్ని వసతులు: సోమిరెడ్డి

విశాలాంధ్ర- ముత్తుకూరు : మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన ఆదిత్య హాస్పిటల్ లో అన్ని రకాల రోగాలకు వైద్యులు, వసతులు ఉన్నాయని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోనీ పాత స్టేట్ బ్యాంక్ భవనంలో ఆదిత్య హాస్పిటల్ను ఆయన ప్రారంభించారు. ఈ హాస్పిటల్ పర్యవేక్షకులుగా స్థానిక వైద్యులు భగవాన్ పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోలుత వచ్చిన 300 మందికి ఈ హాస్పిటల్ వైద్యులు కార్డులను ఇస్తారని, ఆ కార్డులు తెచ్చుకున్న వారికి వైద్య పరీక్షలకు అయ్యే ఖర్చులు 30% డిస్కౌంట్ వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆదిత్య అలాగే వృద్ధులకు, గిరిజనులకు 30 శాతం డిస్కౌంట్ వైద్య ఖర్చులలో ఇవ్వడం జరుగుతుం దన్నారు. అలాగే ఎవరికైనా అనారోగ్యంతో ఉంటే ఫోన్ చేస్తే హాస్పిటల్ కి చెందిన అంబులెన్స్ ఉచితంగా వెళ్లి వారిని తీసుకొని వచ్చి వారి వైద్య పరీక్షలు అనంతరం వాటిని తీసుకుని వెళ్లి తమ ఇళ్ల వద్ద దించుతుందని ఇదంతా ఉచితంగా చేయడం జరుగుతుం దన్నారు. ఈ హాస్పిటల్లో డాక్టర్లు బిందు మాధవి, శశాంక్, ప్రత్యూష, ఝాన్సీ, నాగేంద్ర వైద్యులు ఈ హాస్పిటల్ లో ఉండడం విశేషం అన్నారు. ఇక్కడ చేసిన వైద్య పరీక్షలు సరిపోకపోతే తాము నెల్లూరు వంటి హాస్పిటల్స్ కు వెళ్తామని పేషెంట్లు చెబితే హాస్పిటల్ సొంత అంబులెన్స్ ద్వారా నెల్లూరులో పేషెంట్లు కోరుకున్న హాస్పిటల్ వారిని వారితో పాటు టేక్కేర్ ను కూడా పంపించి అక్కడి హాస్పిటల్ లో చేర్పించడం జరుగుతుందన్నారు. ఇదంతా ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు.కార్డియాలజీ, డ్రగ్ డిడక్షన్, ఆర్థోపెడిక్, డెంటల్, సైకాలజీ, జనరల్ సర్జన్ వైద్య సేవలే కాకుండా, కంటి వైద్య పరీక్షలు కూడా చేయడం జరుగుతుంది అన్నారు. కంటి వైద్య పరీక్షలను వైద్యులు అనిల్ చేస్తారని తెలిపారు.అలాగే ల్యాబ్, ఎక్సరే సైతం ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రజలకు అందుబాటులో మండల కేంద్రంలో ఇన్ని వసతులు కలిగిన హాస్పిటల్ రావడం మనకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ హాస్పిటల్లో ఇన్ని వసతులు ఏర్పాటు చేయడం తనకి ఎంత సంతోషంగా ఉందన్నారు. అలాగే స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో కొంత ఆదాయం కోల్పోయిన ఆటోడ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఒక్కో ఆటో డ్రైవర్ కు రూ.15 వేలు చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.జిల్లాలో 18,902 మందికి రూ.28.35 కోట్లు అందించబోతున్నామన్నారు. వైసీపీ పాలనలో కేవలం రూ.10 వేలు చొప్పున 16,596 మందికి వాహనమిత్ర పథకం అమలు చేయడం జరిగిందన్నారు.అప్పట్లో కేవలం రూ.16.51 కోట్లు అందించగా ఇప్పుడు రూ.28.35 కోట్లు ఇస్తున్నామన్నారు. లబ్ధిదారుల సంఖ్య పెరగడంతో పాటు లబ్ధి జరిగే మొత్తాన్ని కూడా కోటమే ప్రభుత్వం పెంచిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3.11 కోట్ల మంది ఆటో డ్రైవర్లకు రూ.460 కోట్లమేరా ప్రయోగం చేయ కరణ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిబొమ్మిసురేంద్ర, టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు నీలం మల్లికార్జున యాదవ్, మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, కృష్ణపట్నం పిఎసిఎస్ చైర్మన్ పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, కృష్ణపట్నం ఆలయాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, బోలిగర్ల శ్రీను, అక్కయ్య గారీ ఏడుకొండలు, సుంకర శ్రీనివాసులు, ముత్తుకూరు సాగునీటి సంఘం అధ్యక్షులు కాకుటూరు రవీందర్ రెడ్డి, కొత్తపల్లి రమేష్ కుమార్, భాస్కర్ రెడ్డి, బాబు నాయుడు, రాగాల శివకృష్ణ,సతీష్ నాయుడు, , శోభన్ ,జనార్ధన్, దాసరి రమేష్, కాంతారావు, చందా వెంకటస్వామి, జీవీబీ మురళీకృష్ణ, డాక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.